



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్ని సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు



| | | |
|---|---|---|
| సంపుటి : 04<br>సంచిక : 02 | నేపథ్యం : కర్మ విధ్వంసినే నమః<br>**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ గారి ఆరాధన సంచిక** | ఆషాఢ పౌర్ణమి<br>తేదీ : 05 జులై 2020 |



| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సుబ్బరామయ్య సార్ ఈ సత్సంగంలో కోరికలు తీరు మార్గం - కర్మక్షాళనకు సద్గురుసేవ చేసే విధానం తెలుపుతున్నారు.<br>http://saimastersevatrust.org/Speeches/Readiness2ServeSadguru.mp3 |

అనేక జన్మ సంప్రాప్త కర్మ బంధ విదాహినే|
జ్ఞానానల ప్రభావేన తస్మై శ్రీ గురవే నమః||


భగవంతుని అజ్ఞ ప్రకారం జరుగుతున్న లాక్ డౌన్ వలన మిగిలిన రాష్ట్రాల నుండి భక్తులు సార్ సమాధి దగ్గరకు వెళ్లలేక పోతున్నారని సుబ్బరామయ్య సార్ ఈ సారి అందరి భక్తుల ఇళ్లకు అంతేగాక వారి హృదయాలలోకి జొరబడి ఆరాధన రోజున (జూన్ 9వ తేదీ) అందరినీ ప్రతి క్షణం తమ స్మరణ చేయించి పునీతులను చేసి ఆనంద డోలికలలో ముంచెత్తారు.
నగేష్, కిశోర్ లు google meet అనే వీడియొ కాన్ఫరెన్స్ ను జూన్ 8వ తారీఖు పరీక్ష చేసి బాగుండటం వల్ల google meet ను ఉపయోగించారు. సార్ దగ్గరకి రాలేని భక్తులందరూ ఆన్లైన్ లో సార్ సమాధిని దర్శించి ఆనందించారు.




సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహరాజ్ గారి సమాధి మందిరం





శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఒద్గాస్వామి

సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహరాజ్ గారికి రుద్రాభిషేకం తర్వాత సార్ కి సాంబ్రాణి సమర్పిస్తున్న భక్తులు




సార్ ని వీక్షిస్తూ సత్సంగం చేస్తున్న భక్తులు








సార్ ని వీక్షిస్తూ సత్సంగం చేస్తున్న భక్తులు




భక్తులకు అన్న ప్రసాద తయారీ మరియు వితరణ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## ఓం కర్మ ద్వంసినే నమః

### కష్టాలకు కారణం

శ్రీ మాస్టారు, శ్రీ సార్ రచనలన్నింటిలోనూ ఈ క్రింది ప్రశ్న, దానికి సమాధానము వివిధ రీతులలో వివరించబడి ఉంటుంది.

ప్రశ్న : మన కష్టాలకు, ఇప్పటి పరిస్థితులకు కారణమేమి?

జవాబు: మన పూర్వ కర్మలే ప్రస్తుత పరిస్థితులకు, కష్ట-సుఖాలకు కారణం. మన కర్మల-ఋణానుబంధం ఇప్పటి సందర్భాల, పరిస్థితుల, వ్యక్తుల రూపంలో అనుభవం అవుతుంది. వ్యక్తం అవుతుంది, దర్శనమిస్తుంది.

శ్రీ మాస్టారు, శ్రీ సార్ మన కష్టాలకు, ఇప్పటి పరిస్థితులకు మూల కారణం ఇంకా ఇలా వివరిస్తారు. చెడు కర్మలు, చెడు కర్మలను చేసేలా మనను ప్రేరేపించేది ఏది? మనం ఎందుకు దుఃఖము - చెడు కర్మల వలయంలో నుండి ఎందుకు బయట పడలేక కుండా ఉన్నాము ? అని ప్రశ్నిస్తారు.
సమాధానంగా మన (చెడు) సంస్కారాలు / అలవాట్లు, ఇంద్రియ చాపల్యాలు, ఆశ మన చెడు కర్మలకు కారణమని, ఈ పాప రూపమైన అజ్ఞానము (భగవంతుడు లేక గురువు తత్వం పట్ల జ్ఞానం / అవగాహన లోపించడం) వల్లనే మనం కర్మల వలయం నుండి బయట పడలేకుండా ఉన్నామని వివరిస్తారు. దీనికి ఉదాహరణకు చెన్న బసవప్ప, వీరభద్రప్పల అనుభవం, హరిబాబు గారికి శ్రీ మాస్టర్ గారు " నీవు కోపంతో ఒకటి అంటావు, వాడు రెండు అంటాడు, మరల నీవు నాలుగు అంటావు.... ఇలా ఇలా అంటూ ముందు జన్మలలో బద్ధ శత్రువులు అయ్యే వైరానికి పునాదులు వేసుకుంటారు" అని వివరించిన సంఘటనలు.

### కష్టాలు- చెడు సంస్కారాల నుండి బయట పడే మార్గం


అయితే ఈ పాప కర్మల నుండి, వానిని మరల మరల చేసే సంస్కారాల నుండి, వీటిని ప్రేరేపించే అజ్ఞానము-పాపము నుండి


బయటపడే మార్గం ఏది? అన్న ప్రశ్న అడిగి మాస్టారు సమాధానం ఇలా ఇస్తారు. “అజ్ఞానంతో పని చేసే మన మనసు మనకు రక్షకుడు ఎలా అవుతుంది? దానిని సద్గురుని పరం చేస్తే ఆ సద్గురుడే దానిని శుద్ధి చేసి మనకు రక్షకునిగా నియమిస్తారు” అని చెబుతారు. శ్రీ సార్ “మమ మాయా దురత్యయా - మామేవయే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే“ అన్న గీతా వాక్యానికి, “మాయకు లోబడియున్న నా మనసును నేను సద్గురుని సద్గురుని పరం ఎలా చేయగలను ?” అని అడుగుతారు. శ్రీ మాస్టారు ఇచ్చిన అనుభవం ద్వారా సద్గురువును సరైన రీతిన ఆశ్రయించడమే దానికి మార్గం అని గ్రహించి చెబుతారు.

సద్గురువు నాశ్రయించడంలో మొట్టమొదటి మెట్టుగా మనం మన శరీరంతో సద్గురుని సేవ చేయడం, సాధ్యమైనంత సమయం వారి సన్నిధిలో గడపడం, ప్రత్యేక శ్రద్ధతో వారి ఆజ్ఞలను పాటింప చూడడం. దీనికి ”Readiness to Serve Sadguru” అన్నది ముఖ్యం అని శ్రీ సార్ ఒక ప్రవచనంలో తెలుపుతారు. మనం సద్గురువుని అనుసరించడానికి, వారి బోధను, ఆజ్ఞలను అనుసరించడానికి శారీరకంగానూ, మానసికంగానూ సిద్ధమైతే, సద్గురువే మన చేత వారి సేవలో నిమగ్నం చేస్తూ ఎంతటి దివ్య అనుభవాలను ఇస్తారో, గురుస్తుతి అన్న గ్రంథంలో శ్రీ సార్ అనుభవాలలో వివరణ చూడవచ్చు.


అలానే శ్రీ మాస్టారు “వెన్నెల పూలు” పుస్తకంలో శ్రీ స్వామి వంటి మహాత్ములు అవతరించినది ”దీన జనోద్ధరణ కొరకే” అని, అజ్ఞానకర్మలతో ఎంతో దుఃఖాన్ని కొని తెచ్చుకుంటున్న మనం ఎంతటి మనం కష్టాలోను, దుఃఖం లోనూ ఉన్నా, కన్నీటితో విన్నవించుకోగానే, వారి సాంగత్యానికి వెళ్ళగానే, దీనంగా ప్రార్థించగానే, అనంత కరుణతో, అద్భుత సామర్థ్యంతో ఎంతటి బాధలను కష్టాలను అయినా నివారణ చేయడం, అతి సులభంగా దగ్ధం చేయడం, మహాత్ముల అందరి చరిత్రలలో చూడవచ్చు. ఇది స్వామి,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సాయి, మాష్టారు, సార్ వంటి మహాత్ములతో పరిచయమున్న మన అందరికీ కూడా అనుభవమే!

సద్గురు సాంగత్యం వల్లనే ఎంతటి పాపకర్మ ప్రాబల్యం అయినా ధ్వంసం అవుతుందని, ఎందరో అనుభవాలు నిరూపిస్తున్నాయి. ఉదాహరణకు తులసమ్మకు కాన్సర్ నివారణతో ప్రాణదానం చేయడం, వక్కమ్మ గారికి, గౌని పెంచలమ్మకు ఒంటి జిల స్వామి సన్నిధిలో నివారణ, రోసిరెడ్డి గారి కుమారునకు బండి గండం నుండి రక్షణ, బ్రహ్మ రాక్షసిని తరిమి 50 సంవత్సరాల దంపతులకు సంతానం ప్రసాదించడం మొదలగునవి ఎన్నో.

మాస్టారు వెన్నెల పువ్వులలో "పూర్వకర్మల వల్ల తెచ్చుకున్న కష్టాలను స్వామి వంటి మహాత్ములు సులభంగా తొలగిస్తూ మనకు వర్తమానంలో తెరిపిని ప్రసాదిస్తారని, ఆ తెరిపిని స్వామిస్మరణకు వినియోగించి దాని ద్వారా చెడు కర్మలకు కారణమైన చెడు సంస్కారాలను తొలగించుకోవడానికి, వినియోగించుకుంటే భవిష్యత్తు ఆనందమయం అవుతుంది అని చెబుతారు." సద్గురుస్మరణ, వారి బోధన- ఆచరణలను నిర్లక్ష్యం చేసే వారికి ఆ కర్మలే మరల మరింత తీవ్రరూపం లో బుద్ధి చెబుతాయి అని హెచ్చరిస్తారు.

## స్వామి అనుగ్రహం - కృతజ్ఞత

స్వామి అనుగ్రహం మొదలగు పుస్తకాలలో కూడా కృతజ్ఞత అనే శీర్షికన శ్రీ సార్ దీనినే వివరిస్తారు. స్వామి వంటి మహాత్ములు కష్టాలను, వాటి వల్ల కలిగిన దుఃఖాన్ని తొలగించి మనకు తెరిపి, సమయం ఇచ్చినందుకు, కృతజ్ఞతగా, సంతోషం తో కూడిన ప్రేమతో వారికి సమయం కేటాయించడం అత్యవసరము అని, అది మన జీవిత విధానం లో భాగం కావాలని చెబుతారు. అంతేగాక మన పూర్వకర్మను వారి యోగశక్తితో అడ్డుపెట్టి తెరిపి ప్రసాదించినది, మనం మన కృషి ద్వారా తొలగించుకునే ప్రయత్నం చేసే అవకాశం కల్పించడానికి అని, అలా చేయకుంటే వారి

కృప అడవి కాచిన వెన్నెల వలే వ్యర్థమై కష్టాలు, ఇబ్బందులు మనకు తప్పవని కూడా ఎన్నో అనుభవాలతో చెబుతారు. ఉదాహరణకు ఒంగోలు పద్మ గారికి నడుం నొప్పితో శ్రీ స్వామివారి సన్నిధికి రాగా, స్వామి తగ్గించారు. పద్మగారు వారింటికి వెళ్ళి స్వామి ఆదేశం మేరకు తిరిగి వచ్చి స్వామి వద్ద సేవ చేయడం జాప్యం చేస్తే తాకీదులు పంపమంటావా? అని స్వామి హెచ్చరించడం. **కృతజ్ఞతలతో కూడిన ఆచరణవల్ల మాత్రమే** మన పాప కర్మలు వారి కృపతో క్షాళన చేసుకొనుటకు, మన కుసంస్కారాలలో మార్పు తెచ్చుకొని కష్టాలనుండి, మన చెడు సంస్కారాల నుండి, చెడ్డ కర్మల నుండి మార్గం బయటపడే మార్గం అని చెబుతారు.

శ్రీ సాయి నాథుని గూర్చి శ్రీ మాస్టారు వ్రాస్తూ “సాయి అనుభవమనే భాషతో మాట్లాడారు”. భక్తులు మసీదులోకి వెళ్ళక ముందే, మసీదు వారి హృదయంలోకి వెళ్ళే విధంగా అనుభవాలను ప్రసాదించారు” అని. సద్గురువుల అద్భుత మహిమ అనుభవం అయ్యాక, చవి చూశాక సహజంగానే వారిపై, వారి సామర్థ్యంపై ఎంతో విశ్వాసం, వారిపట్ల ఎంతో భక్తి శ్రద్ధలు కలుగుతాయి. కానీ మన కష్టాలు, దుఃఖ నివారణకు మాత్రం వాటి కారణాలైన చెడు సంస్కారాలు తొలగించుకోవడం ఒక్కటే మార్గం. ఇట్టి సద్గురుకృప, సాంగత్యము బోధన ద్వారా మన సంస్కారాల మార్పు, దుఃఖ నివృత్తి మార్గం సుగమం అవుతుంది. సద్గురుని వద్ద నుండి ఆ రీతి సౌలభ్యం అందుకొనే ప్రయత్నమే సద్గురువును ఆశ్రయించడం అని చెబుతారు.

## కష్టాలు అనుగ్రహానికి గుర్తు

శ్రీ మాస్టారు బోధామృతం లో కష్టాల పట్ల భక్తుని భావం మరోలా ఉంటుంది అని చెబుతారు. “ కష్టాలు అనుగ్రహానికి గుర్తు”, “ నమే భక్త ప్రణశ్యతి - నా భక్తుడు నశించడు, బాధ పడడు“ అని మొదలు పెడతారు. భక్తుని భావం అన్ని పరిస్థితుల్లో, కష్టాల్లో కూడా “భగవంతుడు, సద్గురువు మన


మంచికోసమే ఈ పరిస్థితిని కల్పించారు” అన్న విశ్వాసం కలిగి కష్టాలపై కాక, పరిస్థితులు, వ్యక్తులపై కాక వాటిని నియమించి నడిపించే భగవంతునిపై ఉండడం వల్ల రాగద్వేషాలకు దుఃఖానికి గురి కాక కర్మ వలయము నుండి  బయట పడే మార్గంలో పయనిస్తాడు అంటారు. ఎన్ని పరిస్థితులు వచ్చినా, గురువు, భగవంతుని కృపతో అవి భక్తునికి మేలు జరిగే విధంగా పరిణమిస్తాయి అని తెలుపుతారు.


శ్రీ సుబ్బరామయ్య సార్ తన ఆయాసం వల్ల వచ్చిన ఇబ్బందిని, నియమ పాలన అనుభవాలనూ, గొలగమూడిలో పడ్డ కష్టాలు తెలుపుతూ “కష్టాలు అనుగ్రహానికి గుర్తు” అన్నది అనుభవం అయ్యింది అని తెలుపుతారు. దుఃఖంలో మరింత  పాపకర్మతో  సామాన్యంగా గడిపే కష్ట పరిస్థితులు, సద్గురు సాంగత్యము, కృప చేత  దుఃఖ నివారణకు, సంస్కారాల మార్పుకు, కర్మ క్షాళనకు, ఆత్మజ్ఞానానికి కూడా దారితీస్తాయని శ్రీ సార్, అఖండానంద స్వామి, చివటం అమ్మ మొదలగు వారి అనుభవాలు తెలుపుతున్నాయి.

## సద్గురు సేవ - సమాశ్రయము


సద్గురునిపై ఇట్టి విశ్వాసం కలిగాక కృతజ్ఞతతో సమయం ఇవ్వడంతో ఆరంభించి, వారిపై శ్రద్ధ, భక్తి, ఆప్యాయత, ప్రేమ మరింత అభివృద్ధి చేసుకుంటూ మరింతగా వారి కృపకై  ప్రయత్నించడమే శ్రీ సార్ “శ్రమతో సేవ - సేవతో కైవల్యము” సందేశం ద్వారా బోధించి, ఆచరించి చూపించారు. ఇందులో విఫలం కాకుండా, అశ్రద్ధ చోటు చేసుకోకుండా ఉండడానికి  సూచించిన మార్గం “ కొత్తవి తగిలించుకోవద్దు - పాత వాటి విషయం సద్గురువుకు  వదిలేయండి”. కర్మ వలయం నుండి బయట పడే అద్భుత సందేశంగా దీనిని గుర్తించవచ్చు.  కొత్త ఋణానుబంధాలు, పాప కర్మలు దరిచేరకుండా,  అజ్ఞాన భావాలు బలపడకుండా, సద్గురు సాంగత్యము, బోధనమూ,  ఆచరణలో ఎలా వినియోగించుకోవాలి అనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి


వివరణ “శ్రీ మాస్టర్ బోధామృతం”లో మనం చూడవచ్చు. దానికి మరింత వివరణగా శ్రీ సార్, మాస్టారు సందేశాలు “మరుపే మరణం", “ఆదిలో అపరాధం ఎవరిది?”, విశ్వ ప్రేరణ అధికారి, సర్వప్రేరణ అధికారి” అన్నవి. వీటిని బాగా మననం చేసి కేవల శ్రద్ధ, సద్గురువు పట్ల ఎరుకతో జీవించడమే కొత్తవి తగ్గించుకోకుండుటకు, కర్మక్షాళనకు, “కర్మ విధ్వంశినే నమః” అన్న వారి కృప అనుభవం కావడానికి మార్గాలు అని గుర్తించాలి.


ఇదే సద్గురు సమాశ్రయమని, ఈ రకంగా మానసికంగా ఆత్మ పరిశీలన, సద్గురు సేవ చేయనంత వరకు మనం సద్గురుని ఆశ్రయించినట్లు కాదని శ్రీ సార్ తెలుపుతారు. శ్రీ సార్ ఆచరణ ద్వారా ”చన్నీటితో ప్రదక్షిణలు, గొలగమూడి రాత్రి నిద్ర, ఉద్యోగ నిర్వహణకు పడిన శ్రమ, శ్రీ మాస్టారి దర్శనానికి ప్రతి వారం వ్యయ ప్రయాసల కోర్చి వెళ్లడం, అవధూతలీల రచన సమయంలో నిర్విరామంగా కలిచేడు-ఒంగోలు-గొలగమూడి ప్రయాణాలతో, రెండు గంటల మాత్రం నిద్రతో స్వామి సేవ చేయడం, గొలగమూడిలో భవన నిర్మాణాలు మొదలైనవన్నీ శారీరిక కర్మ, ప్రారబ్ధాన్ని తొలగించుకోవటానికి మనం చేయవలసిన ప్రయత్నాన్ని తెలుపుతాయి.

నామస్మరణతో స్వామి ధునికి కట్టెల సమకూర్చడం, నామస్మరణ మరువగానే వెనకకు వెళ్లి అంత దూరం నామ స్మరణతో మరలా రావడం, సాయి సేవ అనే భావంతో విద్యానగర్ లో అందరికీ అన్నం వండి పెట్టడం, స్వామి సన్నిధిలో లభ్యమైన కాలమంతా (రోజుకు ఎనిమిది గంటల పైగా సమయం) గడపడం, గొలగమూడి నివాసము, శ్రద్ధతో నియమ పాలన, మన చెడు సంస్కారాలను, కష్టానికి, చెడు కర్మలకు కారణమైన అజ్ఞానాన్ని నిర్మూలించుకొనుటకు ఆచరించవలసిన మానసిక సేవను (సాధనను) తెలుపుతున్నాయి.


ఈ రీతి శారీరిక, మానసిక సాధన చేస్తూ సద్గురువు ఇచ్చే సౌలభ్యాన్ని అందుకో యత్నిస్తుంటే స్వామికృపతో ప్రాణాంతకంగా ఉన్న శ్రీ సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఢగ్గాస్వామి

ఆయాసం వ్యాధి నిర్మూలించడం, భుక్తి ముక్తికి ఇబ్బంది లేకుండా చూడడం, గొలగమూడి లో ఇల్లు కట్టించడం శ్రీ సార్ కు నిరంతర స్మరణను, సన్నిధిని ప్రసాదించడం, మొదలగునవి అన్నీ "కర్మ ధ్వంశినే నమః" కు, స్వామి వారి సర్వ సమర్ధతకు అనుభవ పూర్వక వివరణలు. మనందరినీ ఇట్టి శుభ్రమార్గంలో నడిపించమని ప్రార్ధిస్తూ.

- మీ సాయి

**భక్తుల అనుభవాలు** :

కొమ్మిశెట్టి శ్రీనివాసరావు గారు శ్రీ భరద్వాజ మాస్టర్ గారి మాటల్లో సుబ్బరామయ్య గారి గురించి విన్నారు. ఒకసారి నెల్లూరులో ఫస్ట్ షో మూవీ కి నెల్లూరు వెళ్ళిన తర్వాత ఆ రోజు రాత్రికి గొలగమూడికి వెళ్లారు. ఆ రోజు రాత్రి స్వామి ఉన్న కుటీరంలో నిద్ర చేద్దామనుకున్నాము అని చెప్పిన తర్వాత సుబ్బరామయ్య గారు చాప, దుప్పటి, దిండు తీసుకు వచ్చి ఇచ్చారు. రొసిరెడ్డి తాత అక్కడ చలిగా ఉంటుంది అంటే వారు స్వామి అక్కడ ఉన్నారు కాబట్టి అక్కడ పడుకుంటాము అని చెప్పారు. స్వామి ఎక్కడ లేరు నాయనా అని రొసిరెడ్డి తాత చెప్పారు.
భరద్వాజ మాస్టర్ గారు శ్రీనివాసులు గారిని సుబ్బరామయ్య సార్ చేతికి పట్టించారు అని ఆయనకు అనిపించేది. ఆ విషయం శ్రీనివాసులు గారు సుబ్బరామయ్య సార్ కి చెపితే ఆయన నవ్వారు. సుబ్బరామయ్య గారు ధర్మం ఎంత నిక్కచ్చిగా పాటించేవారు అంటే స్వామి ఆజ్ఞ ప్రకారం వాలంటరీ రిటైర్మెంట్ నవంబర్ నెలలో తీసుకున్నా టెన్త్ క్లాస్ పిల్లలకి ఆ సంవత్సరం సిలబస్ పూర్తి చేయటానికి నవంబర్ నుంచి మార్చి దాకా స్కూల్ కి వెళ్లి జీతం తీసుకోకుండా పాఠాలు చెప్పారు. ఆ సంవత్సరం పదవ

తరగతి పరీక్షలు ఎక్కువ మార్కులు తెచ్చుకున్నారు. అంతా స్వామి కృపగా సుబ్బరామయ్య సార్ చెప్పేవారు.

ఒకసారి ఇంట్లో శ్రీనివాసులు గారు తన భార్యతో గొడవ పడి మధ్యాహ్నంకు గొలగమూడి వచ్చి నేరుగా సాయి మాస్టర్ నిలయంలో కూర్చుని ఉన్నారు. సుబ్బరామయ్య సార్ కుమారుడు శేషయ్య వచ్చి శ్రీనివాసులు గారిని 'నాన్న పిలుస్తున్నారని' చెప్పి తీసుకు వెళ్లారు. శ్రీనివాస్ గారు వెళ్ళగానే సార్ "శీనయ్యా! వచ్చావా రా" అంటూ పెద్ద జామకాయ కోసి ముక్కలు చేసి శ్రీనివాస్ గారికి పెట్టారు. చాలా మాటలు కూడా చెప్పారు ఆ మాటలతో శ్రీనివాస్ గారి మనస్సు శాంతించింది. అంతకు ముందు ఎక్కడికైనా వెళ్ళిపోదాం లేదా ఆత్మహత్య చేసుకుందామనుకున్న ఆలోచనలు పోయాయి. అప్పుడు శ్రీనివాస్ గారు సుబ్బరామయ్య సార్ కి మనస్సులోని ఆలోచనలు తెలుసు అని అనిపించింది. సాయంత్రం సత్సంగం అయిన తర్వాత శ్రీనివాస్ గారితో సుబ్బరామయ్య సార్ "పూర్వజన్మలో నీ తల్లి ఇప్పుడు నీ భార్య గా వచ్చింది. ఆ జన్మలో నీ వల్ల చాలా ఇబ్బందులు పడ్డారు అందువలన ఈ జన్మలో నిన్ను సాధిస్తోంది" అని చెప్పారు. శ్రీనివాస్ గారు అప్పుడు తల్లి ఇప్పుడు భార్య ? అదేమిటి సార్ అని అడిగారు. సార్ "జన్మ జన్మ కి బంధాలు ఒకలాగానే ఉండాలని లేదు" అని చెప్పారు.

తర్వాత ఇంటికి వెళ్ళిపోయారు కొన్ని రోజులకు ఉచ్చూరు వాస్తవ్యులైన తెలిసిన వారు శ్రీనివాస్ గారి ఇంటికి వచ్చి 'నిన్ను సుబ్బరామయ్య సార్ రమ్మన్నారు' అని చెప్పి వెళ్లారు. శ్రీనివాస్ గారు వెంటనే గొలగమూడి సుబ్బరామయ్య సార్ దగ్గరకి వెళ్ళారు. అది చలికాలం అవటం వలన సార్ అప్పుడు నాలుగు షర్ట్లు వేసుకొని ఆయాసంతో ఉన్నారు. ఎందుకు ఈ ఆయాసం సార్ అని అడిగితే స్వామి చెప్పింది చేయలేదు అందువలన

స్వామి పెట్టారు అని సార్ చెప్పారు. అప్పుడు శ్రీనివాస్ గారికి ఆ ఆయాసం రావటం కూడా స్వామి ప్రసాదంగా తీసుకుంటున్నారు అని అనిపించింది. శ్రీనివాస్ గారిని చూసి సుబ్బరామయ్య సార్ " మీ అబ్బాయి ఎలా ఉన్నాడు? ఇంట్లో విషయాలు ఎలా ఉన్నాయి?" అని ప్రేమగా అడిగారు. మా అబ్బాయి వలన నేను ఇబ్బందులు పడ్డాను ఆ విషయం తెలిసి సార్ అడిగారు.

ఒకసారి శ్రీనివాస్ గారిని కుటుంబంతో సహా గొలగమూడికి వచ్చి ఉండమని చెప్పారు. అప్పుడు ఆయన రావటానికి జాప్యం చేశారు. వారు తమ ఇంట్లో ఉన్నారు. దాచుకున్న బంగారం పోయింది. శ్రీనివాస్ గారు తరువాత సార్ తో 'మీరు చెప్పినట్లు చేసినట్లయితే ఇబ్బందులు ఏమీ ఉండేవి కాదు' అనిచెప్పి వాపోయారు.

ఒకసారి శ్రీనివాస్ గారు పదివేల రూపాయలకి చిల్లరగా 50 పైసలు, ఒక రూపాయి చిల్లర బిళ్ళలు- రెండు బస్తాలు సుబ్బరామయ్య సార్ దగ్గర పెట్టారు. తరువాత తీసుకు వెళ్దామనుకుని తమ ఇంటికి వెళ్ళిపోయారు. రెండు నెలల తర్వాత శ్రీనివాస్ గారు గొలగమూడికి వచ్చి తమ ఇంటికి బయలు దేరినప్పుడు సుబ్బరామయ్య సార్ అంత బరువైన చిల్లర బస్తాలు రెండింటినీ మోసుకుంటూ ఆటో స్టాండ్ తీసుకువచ్చి ఆటోలో పెట్టి శ్రీనివాస్ గారితో బస్సులో జాగ్రత్తగా పెట్టించుకుని ఇంటికి తీసుకు వెళ్ళు అని చెప్పారు. శ్రీనివాస్ గారికి సాధారణత్వమంటే ఇలానే ఉంటుందా అని అనిపించింది.

శ్రీనివాసులు గారికి మాస్టర్ గారితో పరిచయం ఉండటం వలన సుబ్బరామయ్య సార్ శ్రీనివాస్ గారిని గురుబంధువుగా చూసేవారు. ఒకసారి సత్సంగంలో అవధూత లీల చదువుతూ ఉంటే ఒకతను వచ్చి సార్ కాళ్ల మీద పడి 'మీరు అంత గొప్ప పుస్తకాన్ని మాకు ఇచ్చారు. మీరు

పూజ్యులు. మీకు నమస్కారం చేసుకోవాలనుకుంటున్నాను సార్' అని అన్నారు. అప్పుడు సార్ అతనితో "ఈ భూమి మీద నేను బ్రతకాలని లేదా భరద్వాజ మాస్టర్ గారు వ్రాసారు. నేను సేకరణ మాత్రమే చేశాను. అది ఆ గ్రంథంలో వ్రాసి ఉన్నది. అది నువ్వు చూడలేదా?" అని చెప్పి అతనిని మందలించారు.


శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ గారి ఆరాధనా సందర్భంగా కొందరు భక్తులు సార్ తమకి చేసిన మేలును స్మరించుకున్న విషయాలు :


శ్రీ రఘురామరాజు గారు తమకు 30 సంవత్సరాల నుండీ శ్రీ సుబ్బరామయ్య గారు తెలుసనీ తను మన ప్రాణాలను సద్గురువుకు సార్ అర్పించిన గొప్ప వ్యక్తి అని చెప్పారు.

ఆయన భార్యకి ఈ సత్సంగాలు, మహాత్ముల సందర్శనములు అనేవి నచ్చవు. ఆమె రాకపోవటమే గాక ఆయనని కూడా వెళ్లనివ్వరు. అందువలన ఆయన ఏ మహనీయుల దగ్గరకి వెళ్ళినా ఆమె మనస్సు బాగుండాలని కోరుకునే వారు. ఒకసారి సార్ మాటల సందర్భంలో సుబ్బరామయ్య సార్ “ఎందుకయ్యా మీ ఆవిడంటే అంత ద్వేషము?” అన్నారు. ఆ మాటలకు ఆయన అదిరిపోయారు. ఆయన ఎప్పుడూ తన భార్యకు మంచి జరగాలని కోరుకుంటుంటే సార్ ఇలా అన్నారనుకుంటే సబ్ కాన్షస్ లెవెల్ లో ఆమె అంటే ఆయనకు ద్వేషం ఉంది అని అర్ధమైంది. అందువలన ఆయన ఎన్ని చేసినా వృథాయే కానీ సఫలం కాదు. సార్ ఆ మాటతో ఆయనకు తన భార్య పట్ల దృక్పథాన్ని మార్చారు.


శ్రీ సుబ్బరామయ్య గారిని ఒకరు సాయి మాస్టర్ నిలయంలో అనరాని మాటలు అంటున్నా సార్ ఒక్క మాట మాట్లాడలేదు. అంతటి సహనం చూసి శ్రీ రఘురామ రాజు గారు అబ్బుర పడ్డారు. ఆయనకు వేమన చెప్పిన పద్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గుర్తు చేస్తూ 'ఎన్నో శాస్త్రాలు తెలియవచ్చు, సత్సంగాలు చేయవచ్చు, కానీ సహనం అనేది అంతా తేలికగా రాదు. అలాంటి సహనం ఎన్నో జన్మల పుణ్య ఫలం వలననే, నిష్కామ కర్మ వలననే, గురు కృప వలననే, సద్గురు సేవ వలననే వస్తుంది' అని చెప్పారు. అలా శ్రీ భరద్వాజ గారు చేశారు, సుబ్బరామయ్య గారు చేశారు.

సార్ ని ఎన్నడూ నిరాశ, నిస్పృహతో చూసింది లేదు. ఎప్పుడూ ఏదో పని చేస్తూ, సత్సంగం చేస్తూ ఉండేవారు. సత్సంగం చేసేటప్పుడు లోపల ఏమీ లేకుండా, చెప్పేది ఒకటి చేసేదీ ఇంకొకటి కాకుండా చిన్న పిల్లవాడిలా చేసేవారు. సుబ్బరామయ్య సార్ నాలుకను జయించారు అని దర్గాస్వామి చెప్పారు అంటే ఆయన ఎంత గొప్పవారో అర్థం చేసుకోవచ్చు.

శ్రీ బ్రహ్మం గారి మఠం నిర్మాణమప్పుడు శ్రీ రఘురామరాజు గారికి సార్ చందా పుస్తకం పంపించి చందాలు వసూలు చెయ్యి అన్నారు. అప్పుడు ఆయన సార్ కి ఉత్తరం వ్రాస్తూ 'నాకు ఇలా చందాలు దండితే నలుగురూ నాలుగు రకాలుగా అంటారు అందువలన నాకు  అలవాటు లేదు, ఇష్టం లేదు' అని వ్రాసారు. సార్ ప్రత్యుత్తరంలో "అదిగో అదిగో అది పోవటానికి. మఠం ఎలా అయినా నిర్మించబడుతుంది. నీలో ఎవరినైనా ఎట్లా అడగాలి, నీ గురించి వాళ్లు అనుకుంటారు కదా అని అనుకుంటున్నావే. నీవు నిజాయితీ పరుడవని నీకు తెలుసు కానీ సిగుపడుతున్నావంటే ఆ మేరకు జయించాల్సిన బలహీనత ఉంది. దాన్ని జయించటానికి నీకు చందా పుస్తకం పంపించాను. అంతేగానీ నీవు ఇవ్వకపోయినా, నీవు చందాలు వసూలు చెయ్యక పోయినా మఠం నిర్మాణం జరుగుతుంది" అని వ్రాసారు. ఆ తర్వాత రఘురామరాజు గారు చందాలు వసూలు చేసి సార్ కి పంపించారు. సార్ ఆంతర్యం ఏమిటంటే మనమేమీ చేసినా మన లోపల

భావాలను శుద్ధి చేసుకోవటమే కానీ ఇంకొకళ్లను బాగు చేస్తున్నామా, మందిరాలు కట్టిస్తున్నామా అనేది కాదు అనేది స్పష్టమైంది. అంటే శ్రీ సార్ మనలో అంతర్గతంగా ఉన్న బలహీనతలని గుర్తింప చేసి వాటిని తొలగించారు.

సార్ శివరత్నంను సాయి మాస్టర్ నిలయంలో ఉన్న లెట్రిన్ టాంక్ నిండిపోయినప్పుడు దాన్లోని నీళ్ళను బకెట్ తో తోడి తీసేయమన్నారు. శివరత్నం అలా చేయటానికి సంశయిస్తూ రెండు రోజులు జాప్యం చేశాడు. మూడవ రోజు సార్ వచ్చి బకెట్ తో పెంట నీళ్ళను తీస్తుండే సరికి శివరత్నం వెళ్ళి ఆ పని పూర్తి చేశాడు. సార్ చేసింది చెప్తారు చెప్పిందే చేస్తారు.

సుబ్బరామయ్య సార్ వాళ్ళ కూతురు సుమతి గారు సుబ్బరామయ్య సార్ జీవితంలో కొన్ని సంఘటనలు చెప్పారు.  : జితే సర్వే సర్వం జితే అన్నట్లు సార్ ఉప్పు, పులుపు, కారం లేకుండా ఎన్నో పనులు చేశారు. సమయ పాలన అనేది సార్ దగ్గర నేర్చుకోవచ్చు.

సార్ కాలెండర్ వెనకాల **'ఈ జన్మలోనే జన్మ రాహిత్యం సాధించాలి'** అని వ్రాసుకున్నారు.

సార్ కి ఎప్పుడు పడుకున్నా నిద్ర పట్టేది. నిద్ర లేక పోయినా ఆవలింతలు, తూగుగానీ, నీరసం గానీ ఉండేది కాదు. ఎప్పుడూ హుషారుగా ఉండేవారు.

రవి కుమార్ గారు తమ వివాహం విషయం చెప్పినప్పుడు సార్ అంత సుముఖంగా లేరు. కానీ సార్ దయ వలన ఆయన పెళ్లి రోజు తన సహ లెక్చరర్లు, ప్రొఫెసర్లు ప్రయాణం చేస్తున్న వ్యాన్ ఆక్సిడెంట్ అయ్యి తుక్కు తుక్కు అయితే వారికి ఏ మాత్రం దెబ్బలు తగలకుండా ఉండటం సార్ కృపే అని ఆయన నమ్మకం.

శ్రీ రామకృష్ణ బట్టు శ్రీ సుబ్బరామయ్య సార్ కి ఒకసారి ఉత్తరం వ్రాస్తూ తను ఎవరో, అడ్రెస్ కూడా వ్రాయలేదు. సార్ ఉత్తరం అందిన రోజు బట్టుకు ఫోన్ (అంతకు ముందు ఇచ్చిన ఫోన్ నెంబర్) చేసి "నీ ఉత్తరం అందింది. నీవు అడ్రెస్ వ్రాయలేదు కాబట్టి రిప్లై వ్రాయట్లేదు" అని చెప్పారు. అంటే ఆ ఉత్తరం వ్రాసినది ఎవరో కూడా సార్ కి తెలుసు.
బట్టు తన తండ్రి గారి అస్తికలను కాశీలో కలపటానికి వెళుతున్నప్పుడు ట్రైన్ రిజర్వేషన్ అవలేదు. వాళ్ళ అమ్మగారితో బయలుదేరి స్టేషన్ కి వచ్చేసరికి ట్రైన్ కదిలింది. బట్టు ఏమీ తోచక 'సార్' అని (సుబ్బరామయ్య సార్ ని ఉద్దేశిస్తూ) గట్టిగా అరిచాడు. ట్రైన్ ఆగిపోయింది (తన మామయ్య చైన్ లాగారు). ఆ ట్రైన్ సరిగ్గా ఫిజికల్లీ హాండికాప్పెడ్ బోగీ దగ్గర ఆగింది. అతని అమ్మగారితో బట్టు కూడా దాంట్లో ఎక్కారు. ఆ బోగీలో తన అమ్మగారికి బెర్తు దొరికి ప్రయాణం సుఖవంతం అయ్యింది.


వేణుగోపాల్ గారు డిప్లొమా చేసేటప్పుడు ఒకసారి స్ట్రైక్ జరిగినప్పుడు తమ స్వంత ఊరు తలుపూరు వచ్చి ఉన్నారు. అక్కడ హై స్కూల్ లో డ్రాయింగ్స్ వేసుకుంటూ ఉండేవారు.  ఆ సమయంలో సుబ్బరామయ్య సార్ ధునీవాలా దాదా గారి చరిత్ర హిందీలో ఉన్నది తెలుగులోకి తర్జుమా చేస్తున్నారు. తలుపూరులోని ఒక హిందీ పండిత్ (ఎమ్ సి కృష్ణమూర్తి గారు, టి. మల్లిఖార్జున రావు గార్లు)) హిందీలో ఉన్న చరిత్ర చదివి తెలుగులో చెపితే సుబ్బరామయ్య సార్ అది వ్రాసుకునేవారు. వేణుగోపాల్ గారు వారికి మంచి నీళ్ళు కానీ, అవసరమైనప్పుడు టీ కానీ తీసుకు వచ్చి ఇచ్చేవారు. ఒకరోజు పని అయ్యేసరికి రాత్రి 10 గంటలు దాటింది. సార్ కలిచేడులో


ఉన్న ఇంటికి వెళ్లాలంటే 4 కి.మీ. వెళ్ళాలి అందువలన ఆ రాత్రికి స్కూల్ ల్యాబ్ లో పడుకున్నారు. వేణు గారు కూడా సార్ తో పాటు స్కూల్ లోని ల్యాబ్ లో పడుకున్నారు. అది చలికాలం (డిసెంబర్ లేదా జనవరి). పైగా వారు దుప్పట్లు ఏమి తెచ్చుకోలేదు. వేణుగోపాల్ గారు మధ్య రాత్రి చూసుకుంటే సార్ తన లుంగీని వేణుగోపాల్ గారికి కప్పి ఆయన తమ లోపల నిక్కరు మీద పడుకున్నారు. అప్పటికే సార్ కి చలి వలన ఆయాసం ఉండేది కానీ తమని నమ్మి వచ్చిన అతని బాధ్యత తమదే అన్నట్లు ఈ సంఘటన సూచిస్తున్నది.

వేణుగోపాల్ గారికి సమయం దొరికితే చదువుకుంటూ ఉండేవారు. డిప్లొమా చేరిన తర్వాత ఇంటికి వచ్చినప్పుడు వారి నాన్నగారు ఆయనని చింతకాయలు కోసి తీసుకు రావటానికి తోడుగా తీసుకుని వెళ్లారు. వేణుగోపాల్ గారి నాన్నగారు చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తారు. క్రింద పడిన కాయాలని వేణుగోపాల్ గారు ఏరి మూట కట్టాలి. వారి నాన్నగారు చెట్టు పైకెక్కి కోసేటప్పుడు క్రింద వున్న వేణుగోపాల్ గారు 'ఏమిటి ఈ జీవితం? ఈ చింతకాయలు కోసుకోవటం, ఏరుకోవటం, చదువుకునే భాగ్యం లేదా?' అని మనస్సులో వాపోతున్నారు. ఎదురుగా స్కూల్ క్లాస్ లో ఉన్న సుబ్బరామయ్య సార్ వేణుగోపాల్ గారిని పిలిచి, విషయం తెలుసుకున్న తర్వాత "సర్లే! వెళ్ళు" అన్నారు. ఆ సంఘటన తర్వాత ఎన్నడూ వేణుగోపాల్ గారు చింతకాయలు ఏరవలసిన అవసరం రాలేదు. ఒక్క మాటతో సార్ ఆయన బాధను శాశ్వతంగా నివారించారు. అంతేగాక వేణుగోపాల్ గారు చదువుకోవటానికి సార్ ఎంతో కృషి చేశారు.


డిప్లొమా చివరి పరీక్షలు జరుగుతున్నప్పుడు వేణు గారి దగ్గర డబ్బులు లేక మూడు రోజులు పస్తులుండాల్సి వచ్చింది. ఆ సమయంలో సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

సార్ భరద్వాజ మాస్టారి దర్శనానికి విద్యానగర్ లో దిగి మాస్టారి ఇంటిలో అడుగు పెట్టబోతుంటే భరద్వాజ మాస్టారు సుబ్బరామయ్య గారితో "సుబ్బరామయ్యా! నువ్వు అర్జెంట్ పని చెయ్యాలి. గూడూరులో వేణు ఎలా ఉన్నదో చూసి రా!" అని చెప్పారు. వెంటనే సుబ్బరామయ్య గారు గూడూరుకి వెళ్ళేసరికి వేణుగారు తన రూమ్ లో లేరు. సార్ భరద్వాజ మాస్టర్ గారు చెప్పారు కాబట్టి వేణుగోపాల్ గారు ఎక్కడ ఉన్నారు వెతకాలని తమకు తెలిసిన గూడూరు స్కూల్ హెడ్ మాస్టర్ ఇంటికి వెళుతున్నారు. స్కూల్ హెడ్ మాస్టర్ ఇంటికి అవతల మూడవ ఇంటి బయట (తన ఫ్రెండ్ రూము దగ్గర) మంచం మీద పడుకున్న వేణు గారిని సార్ చూసి విషయం తెలుసుకుని వేణుగారి రూమ్ కి తీసుకు వెళ్లారు. అక్కడ కరెంట్ లేకపోతే సార్ తమతో పాటు తెచ్చుకున్న కొవ్వొత్తి, అగ్గిపెట్టె తీసి వెలిగించి తాము తెచ్చుకున్న పులిహోర పెట్టారు. తర్వాత 50 రూపాయలు ఇచ్చి హోటల్ లో తినమని చెప్పి పరీక్షలు అయిన తర్వాత ఇంటికి వెళ్లకుండా విద్యానగర్ మాస్టర్ గారి దగ్గరకి రమ్మన్నారు. వేణుగారు అలానే మాస్టర్ దగ్గరకి వెళ్ళి అక్కడ మందిర నిర్మాణంలో పని చేస్తూ అక్కడే 50 రోజులు ఉన్నారు. ఆ సేవ చేయటం ద్వారా ఆయన ఖర్మను తీసేశారు అనిపించింది. అందువలన అంటే తర్వాత జీవితం ఎంతో సుఖమయం అవటమే గాక సార్ధకమైనది.

శ్రీ సుబ్బరామయ్య సార్ మహా సమాధి అనంతరం లీల


సూళ్లూరుపేట నివాసి మదన్ కుమార్ "అమ్మగారు సుబ్బరామయ్య సారు పార్వతీ పరమేశ్వరుల స్వరూపం" అని చెపుతున్నారు.


ఒకప్పుడు కుటుంబ సమస్యలతో మదన్ కు మనసు చికాకుగా ఉండింది. కానీ నిత్య పారాయణ మాత్రము క్రమం తప్పకుండా చేస్తూ ఉండేవాడు.

ఒకనాటి రాత్రి కలలో సుబ్బరామయ్య సార్ వారి ఇంట్లో చెక్క కుర్చీ లో కూర్చుని, తెల్లటి వస్త్రాలు ధరించి కనిపించారు. మదన్ వెంటనే 'సుబ్బరామయ్య సార్ సమాధి అయ్యారు కదా! నాకు ఇప్పుడు భౌతికంగా కనిపిస్తున్నారు, నేనెంత అదృష్టవంతుడిని అని వెంటనే సార్ కాళ్ల మీద పడి 'సార్ చాలా ఇబ్బందిగా ఉంది, నా వల్ల కావట్లేదు' అని కన్నీటితో అప్పటి అతని సమస్యలు చెప్పుకున్నాడు. దానికి సార్ "అన్నింటికీ నీవు ఎందుకు బాధ పడతావు? మీ అమ్మానాన్న ఏం చేస్తున్నారు? వాళ్లు చూసుకుంటారులే!" అని అభయమిచ్చారు. అంతటితో మదన్ మనసు స్థిమిత పడి, సారే అతని అమ్మా నాన్నలకి హృదయ ప్రేరణ పెట్టి వారిని చక్కగా నడిపిస్తారు అని ధైర్యం వచ్చింది.


సార్ ఈ విధంగా భౌతికంగా కనిపించడం, అతని సమస్యలన్నింటిని సార్ కి చెప్పుకోవడం ద్వారా అతను సంభ్రమాశ్చర్యాలతో ఉంటే, కలలోనే అమ్మగారు (సార్ వాళ్ళ ధర్మపత్ని) మాత్రం గుమ్మం దగ్గరికి వచ్చి "ఈరోజు మీకు ఏ కూర కావాలి?" అని సార్ ని అడుగుతున్నారు. అమ్మగారు సార్ ని ఈ విధంగా అడిగేటప్పుడు చాలా సాధారణంగా ఉన్నారు, అంటే అమ్మగారికి సార్ నిత్యమూ భౌతిక దర్శనం ఇస్తున్నారు కాబోలు అందుకే ఇంత సాధారణంగా మాట్లాడగలుగుతున్నారు అనిపించింది. అంతటి భాగ్యం కలగాలంటే అమ్మ గారు కూడా సార్ స్థితిని పొంది ఉండాలి, "అమ్మగారు సార్ వేరు కాదు, వారు ఆదిదంపతులయిన పార్వతీ పరమేశ్వరుల స్వరూపం" అనిపించింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి



## చెడు కర్మకు బీజము – ధ్వంసం చేసుకొనే మార్గము, శ్రీ సార్ లేఖలో: త్రికరణ శుద్ధి తో ధర్మాచరణ -కర్మ సుకౌశలం


గొలగమూడి
30-05-2005

డియర్ సాయి,

**ఈరోజు ప్రపంచమంతా అంధకార బందురంగా ఎంతో దుఃఖములో మునిగి వుంది. ఒకవైపు తాము చేసే పనులన్నీ తమకు సుఖసంతోషాలను తెచ్చిపెడతాయని వారు ఆ పనుల ద్వారా దుఃఖాన్నే తెచ్చుకుంటున్నారు**. రోగాల ద్వారా, నష్టాల ద్వారా, వ్యాజ్యాల ద్వారా, దొంగతనాల ద్వారా కష్టం కలిగినప్పుడు అలాంటి నష్టం కలిగించిన వారే తమ దుఃఖానికి కారణమని మొత్తుకుంటారు. కానీ **వాళ్లు చేసిన కర్మలే అందుకు కారణమని ఏ మాత్రము తలంచరు కదా**. ఒక కాంట్రాక్టరు లక్షలు కోట్లు సంపాదిస్తున్నారు. ఎట్లా సంపాదిస్తున్నాడు? కేవలం సత్యం ధర్మం తప్పి నడుచుకుని మాత్రమే. పదిమందికి ఉపయోగపడే రోడ్డు వేయమంటే ఇంజనీర్లకు లంచాలు ఇచ్చి రోడ్డు అధ్వానంగా వేస్తున్నాడు. అలా ఆర్జించిన ధనం దుఃఖము కలిగించక ఏమి చేస్తుంది?

**శ్రీ స్వామివారు బోధించిన సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ ఎంత గొప్ప పచ్చి సత్యాలో కదా. అందరూ ధర్మం తప్పి సుఖ సంతోషాలు పొందాలని చూస్తారు. కానీ ఆ వచ్చిన సుఖ సంతోషాలు చూస్తుండగానే దుఃఖాలు అవుతున్నాయి.** టీచరు పాఠం చెప్పడు. విద్యార్థి చదవడు. డాక్టర్ తన వృత్తిలో నైపుణ్యము కొరకు శ్రమించి చదవడు. పేషంటు మందు సేవించకుండానే ఆరోగ్యము పొందాలని చూస్తాడు. ఎంతోమంది ఆధ్యాత్మిక పేపరు పేరుతో ధనము ఆర్జిస్తున్నారు. ఆధ్యాత్మికత గోరంత కూడా ఆ పేపర్ లో కనిపించదు. ఎవరి ధర్మం వారు త్రికరణ శుద్ధిగా ఆచరిస్తే వారికి కలిగేదంతా ఆనందమే. అలా ధర్మాచరణ చేయాలంటే ఆనందం అనేది బాహ్యంగా వస్తువుల నుండి రాదు. అది మన అంతరంగాల లోనే ఉంది. అది మనం పొందాలంటే ఇష్టం, అయిష్టం సమూలంగా పోవాలి. ఇష్టాఇష్టాలు పోవడం అంటే భగవంతుడు




మనకిచ్చిన పని నూటికి నూరుపాళ్లు శ్రద్ధగా ఆచరించడం ఒక్కటే మార్గము. (నీకు ఇప్పుడు) భగవంతుడు అనుగ్రహించిన పని చదువు- పి హెచ్ డి. దానిని **నీవు ఇష్టాఇష్టాలు లేకుండా** అది **నీ ధర్మం**గా భావించి **సాధిస్తే తరుగులేని ఆనందం శాంతి లభిస్తాయి**.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో
పెసల సుబ్బరామయ్య

**కర్మ క్షాళనకు, ధర్మాచరణ కు – సద్గురు సేవ**

గొలగమూడి,
27-06-05.

Dear Sai,

**ప్రతి మానవుడు సుఖశాంతులతో తృప్తిగా జీవించాలని తలుస్తాడు. కాని అట్టి సుఖము, శాంతి, తృప్తి అనునవి మనం ఆచరించే ధర్మము వలన మాత్రమే లభిస్తాయని ఎన్ని శాస్త్రాలు ఘోషించినా, మహాత్ములు అందరూ ఎలిగెత్తి చాటినా ఆశాబద్ధుడైన మానవునకు అట్టి ఆచరణ దుస్సాధ్యం అయ్యింది. అట్టి ధర్మాచరణ మన నిత్య జీవితంలో సహజ సిద్ధమయ్యేందుకు మహనీయుల సాంగత్యం ఒక్కటే శరణ్యమని భగవద్గీతాది గ్రంథాలన్నీ చెబుతున్నాయి. వారి ప్రత్యక్ష సాన్నిధ్యము లభించనప్పుడు మహాత్ముల చరిత్ర పారాయణ కూడా మహాత్ముల ప్రత్యక్ష సాన్నిధ్యంతో సమానమని ఎందరో భక్తుల అనుభవాలు ఋజువు చేస్తున్నాయి**. మహనీయుల చరిత్ర పారాయణ ద్వారా అనేక మంది భక్తులలో కలిగిన హృదయ పరివర్తనే ఇందుకు నిదర్శనము. అట్టి ధర్మాచరణను గూర్చి శ్రీ స్వామివారు ఏనాడు పెద్దగా ఉపన్యసించకున్ననూ శ్రీ స్వామి వారి నిత్య జీవిత సంఘటనల నుండి ఇట్టి ధర్మబోధ వినగలిగిన వారికి అనుక్షణమూ వినిపిస్తూనే ఉంటుంది.
శ్రీ స్వామివారి గురువు వారికి ఒక పని ఒప్పగించి చేయమన్నారు. అదే ఇతరుల బాధలను తన తపోశక్తితో క్షాళన చేయడం. ఇతరులు అంటే మానవులే కాదు సర్వ జీవుల యొక్క బాధలు తీర్చడం. ఆ కృషిలో నిమగ్నమై తన శరీరాన్ని మరచిపోయి పని చేసారు. మన గురువు మనకొక చిన్న పని

పెట్టారు. ఆ పనిలో నిమగ్నమై మనం ప్రపంచాన్నే మరచిపోవాలి. ఆ పని తప్ప ఇతర యోచనలే ఉండకూడదు. ఒక రోజు నాకు మందిరం కట్టగా మిగిలిపోయిన రాతి ముక్కలను కంకర కొట్టించమన్నారు. ఆ విషయం రేపటి లెటర్ లో వ్రాస్తాను.

స్వామి వారి ఆశీస్సులతో

పె. సు.

********* సద్గురు దేవా శరణం శరణం *********

**మహాత్ముల సన్నిధి - కర్మ విధ్వంసం**



గొలగమూడి


24-04-1997

Dear Rajkumar!

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం. నీ letter చేరింది. **శుభం, చక్కగా ఉద్యోగం చేస్తూ అది భగవంతుని సేవగా భావించి చేయి.**

అహం వైశ్వానరో భూత్వా – అనే శ్లోకంలో (భగవద్గీత) ప్రాణులందరి ఆకలిని నేనై, వారు భుజించు నాలుగు రకముల ఆహారమును జీర్ణము చేయుచున్నాము అని చెబుతారు. **గనుక మనము సంపాదించేది ఎందుకు? ఆకలిని తృప్తి చేయుటకు, అంటే ఆ పరమాత్మను సేవించుటకు అని అర్ధము.** కనుక మనం చేసే ప్రతిపని ఆకలి కొరకే? **గనుక పరమాత్మ సేవయే అవుతుంది. మన భావం ప్రధానం అన్న మాట. "కష్టపడి పనిచేయి, దేవుని నామం ఉచ్చరించు" ఇది శ్రీ సాయినాధుని ఆజ్ఞ. నిత్యం**




**హృదయపూర్వక పూజ, పారాయణ చేసుకుంటూ సిటీలో అడ్డ తిరుగుళ్ళు** మానివేస్తే **బోలెడంత టైం కలిసి వస్తుంది.** వీలున్నప్పుడంతా చార్మినార్ ఏరియాలోని గౌళిపుర గాంధిబొమ్మ దగ్గర బోరింగ్ శ్రావణకుమార్ గారి ఇంటిలోని **శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో సాధ్యమైనంతసేపు గడుపు. Holiday రోజు అన్ని ప్రోగ్రాముల్లు మానుకొని శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధి వదలకుండా కూర్చోవటం అలవాటు చేసుకో**. సాయినాధుడు నిన్ను కరుణించి Hyderabad పంపారు. శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారివంటి **మహాత్ముల సన్నిధి అందరికి లభించదు. ఆ సన్నిధి సద్వినియోగం చేసుకో**. "నిప్పు దగ్గర కూర్చొని నా గుడ్డలతడి ఆరబెట్టమని ప్రార్థించనక్కర లేకుండానే తడి ఆరిపోతుంది. అట్లాగే **మహనీయుల ప్రత్యక్ష సాన్నిధ్యంలో కూర్చున్న మాత్రాన మన సాధనతో నిర్మూలించుకోలేని దుష్టసంస్కారాలు వాటంతట అవే కడిగి** వేయబడ**తాయి అని పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పారు**. అందుకే నన్ను శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధి వదిలిపెట్టవద్దని పదే పదే చెప్పారు. గనుక నీవు ప్రస్తుతం శ్రీ నాంపల్లిబాబాగారిని వదిలి పెట్టవద్దు. వీలుంటే ఆ ప్రాంతంలో రూమ్ తీసుకోని ఉంటే నిత్యం వారి సన్నిధి లభిస్తుంది.

**నీవు ఎక్కడ వున్న నిత్యం ½ గంట పిల్లలతోనైనా సత్సంగం చేస్తుండు. Rolling stone gathers no mass. తిరుగలికి ఏమి అంటుకోదు అని సామెత ఉంది. తిరిగినందున ఏమీ ప్రయోజనం లేదు. లోకం నుండి పకడ్బందీగా బయటపడి మన డ్యూటీ, పూజ, పారాయణ, సత్సంగం, శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో నీ కాలం సద్వినియోగం చేసుకో. మనం మన శ్వాసలు ఆగిపోయాక ఏమీ చేయలేము. ఆగకముందే ఏమైనా**

**చేయగలిగింది**. లెటర్ వ్రాస్తుండు. నీ సందేహాలకు జవాబు వ్రాస్తుంటాను. ప్రతి జాబులో అడ్రస్సు వ్రాయి.

ఆశీస్సులతో

పె. సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

**పూర్వకర్మ కు, కర్మక్షాళనకు, ప్రయత్నానికి, సద్గురు సర్వ సమర్ధతకు, సద్గురు అనుగ్రహానికి అంతరం శ్రీ సార్ సంవాదంలో**

గొలగమూడి,
18-02-06

Dear Nagesh!

ఆవేదన పూర్వకమైన నీ లెటర్ అందినది. నీవు ఆవేదనలో అలా వ్రాసావు కాని ఆ ప్రశ్నలకు నీకు సమాధానములు తెలియక కాదు అని నాకు బాగా తెలుసు. నీవు కోరినట్లు నేను టెంకాయ శ్రీ స్వామి వారి ధునికి సమర్పిస్తాను కానీ నీవు వ్రాసిన ప్రార్ధన మాత్రం చెయ్యను. అంత పొడువు ప్రార్ధన ఎపుడూ చేయకుడదు. హిరణ్యకశిపుదు తన తెలివినంత ఉపయోగించి వరమడిగాడు.

మానవులచేత, ఇతర ఆయుధములచేత, భూమిమీద, ఆకాశములోనూ, నీటిలోనూ, పగలు, రాత్రి నాకు చావులేకుండా వరమియ్యమన్నాడు. నరుడు జంతువు కాని రూపం, ఆయుధాలు లేకుండా గోళ్ళతోనూ, భూమి ఆకాశము కాకుండా సంధ్యా సమయంలో సంహరింపబడ్డాడు. గనుక **ప్రార్ధన ఎప్పుడూ సాధ్యమైనంత చిన్నదిగా ఉంటే మంచిదంటారు. నాకు శ్రేయస్కరమైనదే చేయి ప్రభూ అని గాని, నా జీవితం మీ చేతిలోకి తీసుకుని నన్ను సంపూర్ణ శరణాగతి చేయించండి అనిగాని,**

**నన్ను మీ సంకల్పానుసారం నిరంతరము నడిపించండి అని గానీ చెయ్యాలంటారు**. నా మట్టి బుర్రకు ఆర్ధ్యా చేయడం చేతగాదు. సరేనని నమ్మేస్తాను. ఇప్పుడు నీ ప్రశ్నలకన్నింటికీ మొదట సమాధానాలిచ్చి, తర్వాత నేను నా అభిప్రాయాలు వ్రాస్తాను. ఇంత పొడవు లెటరా అని చించి పారవేయ్యవద్దు.

చివర ఒక  మాట వ్రాసావు దొరా! "మీకు శక్తి లేకుంటే ఈ ప్రార్ధన చెప్పి ధునిలో కొబ్బరికాయ వేయండి" అని వ్రాసావు. నాకు శక్తి ఉందని నీకు నీవే తలచావా?  లేక పిచ్చి వాళ్ళెవరైనా చెప్పారా? నాకు శక్తి ఉందనుకునేవాళ్ళంతా 100% పిచ్చివాళ్ళని నమ్ము.

ఈరోజుకు ఇంతవరకే, మిగిలిన దానిని రేపు వ్రాసే ప్రయత్నం చేస్తాను.

ప్ర 1. అన్నీ ముందు నిర్ణయానుసారమే జరుగుతాయంటే మరి సద్గురువుల అనుగ్రహం కూడా అంతేనా?

ఆన్సర్: **అనుగ్రహం ఎప్పుడూ ఉంటుందట. ముందు నిర్ణయం, వెనుక నిర్ణయం అంటూ లేదు. ఆ అనుగ్రహం మనకు దక్కకుండా మన అహం అనే గొడుగు అడ్డుందంటారు. నీకు ప్రస్తుతం ఉద్యోగం రాలేదని అనుగ్రహమే లేదని అనుకోనడం గొప్ప అజ్ఞానం. మనకెప్పుడు ఏది మంచిదో అది చేస్తారుగానీ మనం కోరినవన్నీ కాదు కదా?**

ప్ర 2. స్వప్రయత్నం ఎందుకు?

ఆన్సర్: **నీ ప్రయత్నం సఫలమైతే ఆనందంతో గంతులు వేయకు. విఫలమైతే క్రుంగిపోకు. విఫలమైనప్పుడు ఆ విధంగా ఆర్ధికంగానూ, శరీరక శ్రమద్వారానూ మన కర్మ క్షాళన అయిందని భావించాలి గానీ క్రుంగిపోవడం విజ్ఞుల లక్షణం కాదు.**

ప్ర 3. పారాయణలు పూజలు చేయడంకూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా?

ఆన్సర్: **అంతా ముందు నిర్ణయమే** - అలా కాకుంటే అందరూ పారాయణలు పూజలు చేయడం లేదు గదా. మన 100 మార్లు చెప్పినా చేయరు. ఉదా: నేనే. 8 నెలలు పాడు చేసాను. ఈ 8 నెలలలో నాకు తెలియకనే పుణ్యం పెరిగి పారాయణ, పూజ చేసాను.

ప్ర 4. కేవలం అనుగ్రహం నమ్మకముంటేనే వస్తుందా? లేకపోతే రాదా? ఏ బేసిస్ మీద నమ్మాలి?

ఆన్సర్: 3. **అనుగ్రహము <--- 2. నమ్మకము <-- 1. పుణ్యము. పుణ్యముంటే నమ్మకమొస్తుంది. అనుగ్రహం కల్గుతుంది. చూచి నమ్మిన వారికంటే చూడక నమ్మినవారు ఘనులు అన్నారు క్రీస్తు**. చూడక నమ్మేవారికి బేసిస్ అక్కరలేదు. పుణ్యాన్నిబట్టి సింపెల్ గా నమ్మేస్తారు.

ప్ర 5. అంతా ముందు నిర్ణయమైతే అసలు పూజలు చెయ్యటం ఎందుకు?

ఆన్సర్: **పూజలు చేయడం - మనం కోరినవి పొందేందుకు - అని ఎవరు చెప్పారు? ఏ గ్రంథంలో ఉంది? నీ భావం తప్పు.**

నా నమ్మకం -- పూజ అంటే ఏమిటి -- ఎలా చేయాలి? నీవు వ్రాస్తే ఆ తర్వాత నేను వ్రాస్తాను.

**కృప పొందేందుకు అహంకారం అనే గొడుగు తీసేస్తే, కృప అనే జల్లు మనపై వర్షిస్తుంది. సర్వస్య శరణాగతి కోరుచున్నాడు అది చేయాలి. ఏది ఎవరికి ఎప్పుడు ఇవ్వాలో సర్వేశ్వరునకు బాగా తెలుసు. అంతవరకూ నిస్పృహ పడకుండా ఆయనను స్మరిస్తూ ఉండాలేగానీ బాధ పడుతూ ఉన్నా**

**అంతకాలం ఉండాలి. నవ్వుతూ ఉన్నా ఉండాలి. సంతోషంగా ఉంటే పోతుంది గదా?**

ప్ర 6. పొయ్యేవ్వరిని పోనిచ్చేవారు గురువులు ఎలా అవుతారు?

ఆన్సర్: **ఎందుకు కారు? అందరినీ ఒకే విధంగా సృష్టిస్తే పోలేదా అని నీవనవచ్చు. సృష్టి ఆయన క్రీడ. సృష్టిలో మానవునకు 1. విచక్షణ, 2. స్వేచ్ఛ రెండూ ఇచ్చారు. విచక్షణ లేకుండా స్వేచ్ఛనే ఉపయోగిస్తే కష్టపడుతారు.** విచక్షణతో man must be the master of his senses but not the slave of his mind అంటారు పెద్దలు. విచక్షణ లేకుండా స్వేచ్ఛనే ఉపయోగిస్తే పొయ్యేవాళ్ళను పోనిస్తారు**.**

ప్ర 7. నాకు తిరుగులేని నిదర్శనమిచ్చారు. ఇది నిజమే. అదికూడా నేను ఏమాత్రం ప్రార్ధన చెయ్యకుండా. వారు ఇప్పుడు ఏమి చేస్తున్నారు? ఎందుకు ఆలస్యం?

ఆన్సర్: **నిద్రపోతున్నాడనుకుందామా? కొలిమిలో పెట్టాక impurities పూర్తిగా పోకుండానే తీసేస్తే మరలా కొలిమిలో వేయాలి. అందుకని చూస్తున్నాడేమో? ఆలస్యం, అజాగ్రత్త ఎంత బాధ తెస్తాయో నీకెలా తెలుస్తాయి?**

ప్ర 8. టైం రావాలంటే - సర్వ సమర్ధతకు అర్ధం ఏమిటి?

ఆన్సర్: **సర్వసమర్ధత్వం అంటే కర్మ క్షాళన కాకుండానే వెంట వెంటనే మనం కోరినవన్నీ ఇచ్చేస్తుండాలా? What a wonderful statement.**

ప్ర 9. మీ మాటలు విని పొరపాటు చేశానా? లేక సరిగా అర్ధం చేసుకోలేదా ? లేక ఆచరించ లేదా?

ఆన్సర్: నేను suggest చేశాను. వెంకటేశ్వరరావును గైడెన్స్ తీసుకోమన్నాను. కానీ వెంటనే నిన్ను చేసే job వదిలి రమ్మనమని వ్రాసానా.

నీ పరిస్థితి ఈ పీరియడ్ లో అలా జరగాలని ఉంది. జరుగుతుంది. చింత పడవద్దు, దిగులు పడవద్దు. హాయిగా టీ.వీ. లో ఆట చూస్తునట్లు జరిగేదంతా చూస్తుండు.

ప్ర 10. మీకు శక్తి లేకపోతే, మీ మీద మీకు నమ్మకముంటే నా లోపాలు సర్దుకొనే కొనే శక్తినిమ్మని, బుద్ధినిమ్మని, వివేకం ఇవ్వమని, విశ్వాసం ఇవ్వమని స్వామి ధునిలో ఒక కొబ్బరికాయ వేయండి.

అన్సార్: నాకు శక్తి ఉందని నేను సర్వసమర్దుడనని నీకు నమ్మకం ఎలా కుదిరింది. ఎవరు చెప్పారు. అంతా మీ భ్రమ. తెలివి తక్కువ. Mis-understanding చేసుకున్నావు. ఎప్పుడూ భగవంతుని నమ్ము. తుచ్ఛమైన నాలాంటి మానవులను నన్నేకాదు. ఎవరిని విశ్వసించవద్దు. **ఇంత పొడవైన ప్రార్ధన కాకుండా "నగేష్ కు ఏది మంచిదో అది చేయండి" అని టెంకాయ శ్రీ స్వామి వారికి సమర్పిస్తాను.** ఆ ఆఫీస్ వారు నీకేమైనా రసీదు ఇచ్చారా? డబ్బులు వారికి ముట్టినట్లు. అలా అయితే S.P ని కలిసి help అడగవచ్చు. ఫోన్ ద్వారా తెలుపు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మీకుండాలని ప్రార్ధిస్తూ

మీ సుబ్బరామయ్య

19-02-06.


*********** సద్గురు దేవా శరణం శరణం ***********


## సద్గురు సమాశ్రయము : గురు సేవతో- కర్మ క్షాళన

గొలగమూడి


పూజ్య గురుబంధువులైన శ్రీమతి భవాని గార్కి ఆ రూపంలో ఉన్న శ్రీ స్వామి వారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. అమ్మా! మీరెంతో అభిమానంతోను వాత్సల్యముతోనూ పంపిన మందు చేరినది. అవసరమైనపుడు వాడతాను. ప్రస్తుతం చాలా ఆరోగ్యంతో ఉన్నాను. జనవరి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి


2 వ తేది నుండి అలాగ ఆయాసం పెట్టి నన్ను ఎంత చక్కగాను గొప్పగాను సంస్కరించారో నేను ఇక్కడ చెప్పలేను. ఇన్ని సంవత్సరాలుగా అర్ధం కాకుండా ఉన్న అనేక విషయాలు అరమరికలు లేకుండా విప్పిచెప్పారు. చెప్పడమేకాక ఎంతో ఆచరించేటట్లు చేస్తున్నారు. శ్రీ మాస్టారుగారు శ్రీ స్వామివారు శ్రీ సాయి వేరు కారని స్పష్టపరిచారు. 2 సంవత్సరాల క్రిందట శ్రీ మాస్టారు నన్ను మూడు సార్లు మందలించినా దున్నపోతు తత్వం గల నాకు ఆ సందేశములు అర్ధం అయినట్లే ఉన్నా ఆచరణకు రాలేదు. ఆచరించని సందేశములు అర్ధం కానట్లే లెక్క. వారు ముగ్గురు ఒకటే కనుక వారిని నేను ట్రినిటీ అంటే త్రిమూర్తితత్వమని పిలుస్తున్నాను.


ఈ ఆయాసంలో నా తప్పేమో చెప్పమని కష్టపడ్డాను. **"దారం తెగిపోకుండా చూచుకుంటే నేనెప్పుడూ మీదగ్గరే ఉంటుండ్లాయ్యా"** అని ఎంతో స్పష్టంగా తెలుపుతున్నారు. దారమంటే చేతికి కట్టుకున్నది కాదు. మానసికంగా వారితో సంబంధం అన్నమాట. నా దారం ఇట్లా తెగిపోతున్నదెందుకు స్వామీ అంటే 2 సంవత్సరాల నాడు మాష్టరు చెప్పింది చేస్తున్నావా? అని చెపుతున్నారు. శ్రీ మాష్టారు 2 సంవత్సరాల క్రిందట ఏమి చెప్పారు? ఇది సాయి మాష్టారు నిలయంలో గోడమీద రంగుతో వ్రాయించారు శ్రీ మాష్టర్. అది

1. **ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు.**
2. **మాయ ఎవరినీ తనంతట తానుగా తనను అతిక్రమించనివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను దాటవలసిందే.**
3. **శ్రీ స్వామి వారిని వెంబడిస్తే నీకు భుక్తి, ముక్తికి డోకాలేదు అన్నారు. మరి శ్రీ స్వామి వారిని నేను వెంబడించలేదా అని నాకు సంశయము**.


వెంబడించనే లేదని వారి తిరుగులేని నిర్ణయం. **నేనేమి ఆచరించలేదో తెలుపుతున్నారు**.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

1. కఠోరమైన నియమ పాలన నాకు లేదు. శ్రీ స్వామి వారు మూడు రోజులు గడిచినా తాటి ఆకు రేక లేదని గంజి ముట్ట లేదు. నాల్గవరోజు సేవకులు రైలు దిగి ఒక గ్రామంలో కత్తి తీసుకొని తాటాకు కొట్టి రేక తెస్తేనే గంజి తాగారు. మరి నేను అవసరాన్ని సమయాన్నిబట్టి మాత్రమే నియమపాలన సాగిస్తూ చాలా గొప్పగా పాటిస్తున్నట్లు కీర్తి వహించుచున్నాను.

2. వర్షం వచ్చి పూర్తిగా తడిసి గడగడ వణుకుతున్నా ఇంట్లోకి రాకుండా బయట ఉన్నారు. సేవకులంతా, ఇంట్లోనే ఉన్నారు. ఇక చూడలేక వారికి గూడ అడ్డం పెట్టారు.

3. వర్షం వల్ల నిప్పు ఆరిపోతుందనే భయం లేకుండా బొంత చెట్టుకిందనే అగ్నిహోత్రం సాగించారు. ఇలా వారి కఠోర నియమ పాలన వ్రాస్తుంటే ఒక గ్రంధం అవుతుంది. వారి లాంటి పరిపూర్ణ వైరాగ్యం అబ్బిందా నాకు, లేనే లేదు. ఉద్యోగం వదిలాడని కీర్తి తప్ప వారిలాంటి వైరాగ్యమే లేదు.

4. ఇతరులను విమర్శించడం పంది మలభక్షణం చేయడంలాంటిదని సాయి చెప్పినా ఈ పంది దానిని సంపూర్ణంగా మాననే మానలేదు. ఇలాంటి ఎన్నో విషయాలు ఆయాసం తరువాత బాగా తెలుస్తున్నాయి. గ్రుడ్డిలో మెల్ల శ్రేష్టమన్నట్లు ఆచరించే ప్రయత్నమైనా చేస్తున్నాను.

5. శ్రీ స్వామి వారు మితాశనాయనమ: అంటే మితంగా ఆహారము ఔషదము వలె స్వీకరించు వారు అని అర్ధము. మరి నేను అమితాశనాయనుడను.

ఆహారం విషయంలో నాకు పాకులాట ఎంతదో మీకెలా తెలుస్తుందమ్మా! అది నాకు తెలుసు, శ్రీ స్వామి వారికి తెలుసు. కనుక వారు చిన్న తప్పయినా తప్పేనని చెప్పారు. అంతేగాక రెండుసార్లు స్వప్నం ద్వారా నా ఆహారం పాకులాట తగదని బోధించారు. స్పష్టంగా తెలుస్తూనే ఉంది. నేను ఆచరించితే కదా!

శ్రుతిమించి రాగాన పడిందని తలచారు కనుక 02-01-2000 రాత్రి **నుండి ఒకవైపు పట్టకారుతో తోడపట్టుకుని నలగ కొడుతూ మరొక వైపు ఆచరించకుంటే నీకు బాధ తప్పదని స్పష్టపరుస్తున్నారు.** దారం తెగిపోకుండా ఉంటే సరేసరి లేకుంటే ఇక చూసుకోండి, **ఆహా! ఎంత బాధ పడినా అంత సంతోషంగా ఉందమ్మ, ఎందుకు? కొంతకు కొంతైనా బాగా ముందుకు నెడుతున్నారు కనుక.**




శ్రీ స్వామి వారికి మనుసులో ఈ జగత్తు పట్ల ఉదాసీన భావం తప్ప ఎలాంటి బంధమూ లేదు. మరి నాకు ఆత్మలో ఎంత బంధముందని నాకు తెలియకున్నా వారికి తెలుసు. భార్య, బిడ్డ, కూతురు, మనుమడు, అల్లుడు వీళ్ళందరినీ కాపాడేది శ్రీ స్వామి వారా? లేక నేనా? పైకెన్నిచెప్పినా ఆత్మలో వారి ఎడల రాగం ఉంది. అది చావనిదే సాధనే లేదంటారు శ్రీ మాష్టారు. (మన) వారు ఏమి అవుతారో, ఏమి తినాలో అవి అన్ని అనుభవానికి వచ్చి తీరుతాయి. కానీ మన రాగం వల్ల కాదని సుస్పష్టంగా తెలుపుతున్నారు. మీలాంటి ఆత్మీయులనే కాక కొండంత అండయైన శ్రీ స్వామి వారిని చూపించిన శ్రీ మాష్టారి గారికి దండ ప్రణామములు.

కష్టాలు కూడా అనుగ్రహానికి గుర్తు.

నమస్కారములతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

|  |  |  |  |  |
|---|---|---|---|---|
| శ్రీ షిర్డీ సాయిబాబా | శ్రీ భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి |

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | దారి చేర్పుతో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యంత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి హారతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు నత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర